మైసమ్మ బోనాల ఉత్సవంలో పాల్గొన్న వరంగల్ మేయర్

డి.కే.నగర్‌లో బోనాల పండగ

గ్రేటర్ వరంగల్, జూలై 12 (వాయిస్ టుడే ప్రతినిధి) వరంగల్ బల్దియా పరిధి 40 వ డివిజన్ డి.కే.నగర్ లో బుధవారం నిర్వహించిన మైసమ్మ బోనాల ఉత్సవంలో నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా మేయర్ బోనం ఎత్తి అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి, డీకే నగర్ కమిటీ అధ్యక్షులు కుండే రాజు, డివిజన్ అధ్యక్షులు పూజారి విజయ్ తో పాటు సభ్యులు కుండే కుమారస్వామి,తౌటం నరసింహ, దేవులపల్లి సర్వేశం, పోలేపాక మల్లేశం, మంద పవన్ తదితరులు పాల్గొన్నారు.

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలి

-మూడు రోజులు పోలింగ్ కేంద్రాలలో కొత్త ఓటర్ల నమోదు

-అభ్యంతరాల ను స్వీకరించనున్న బూత్ స్థాయి అధికారులు

జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్

రాజన్న సిరిసిల్ల, జులై 12 (వాయిస్ టుడే) జిల్లాలో అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ కోరారు.బుధవారం కలెక్టరేట్ లో 2వ ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం-2023, ఓటర్ జాబితా తయారీ,ఓటరు నమోదు పురోగతి, ఓటరు జాబితా సవరణ తదితరాలపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ చర్చించారు.2023 అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారందిరినీ ఓటరుగా నమోదు చేసుకునేలా రాజకీయ పార్టీలు ప్రోత్సహించాలన్నారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆగస్ట్ 26,27 తేదీల్లో, సెప్టెంబర్ 3 వ తేదీన మొత్తం మూడు రోజులు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ 3 రోజులు అన్ని పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులు ఉదయం 10.00 గంటల నుంచి అందుబాటులో ఉండి కొత్త ఓటర్ల నమోదు పాటు, అభ్యంతరాలను కూడ స్వీకరించనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు.ఓటరు జాబితాలో సవరణలు, మొదలగు పనులు పూర్తి చేసి ఆగస్టు 21న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 4న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన నాణ్యత ఓటరు జాబితా తయారు చేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులకు సహకరించాలని కోరారు.సమావేశంలో వేములవాడ ఆర్డీఓ పవన్ కుమార్, తహశీల్దార్ లు విజయ్ కుమార్, రాజు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులు అర్ధనగ్నంతో నిరసన

అశ్వాపురం, జులై 12. (వాయిస్ టుడే న్యూస్) భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రం లో గత వారం రోజుల నుంచి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న సమ్మెను విరమింప చేయాలని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్డి నాసర్ పాషా, ఐఎఫ్టియు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు చేసిన అర్ధనగ్న నిరసన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమండలంలో 24 గ్రామ పంచాయతీలోని 95 మంది కార్మికులు పనిచేస్తున్నారని, ఏజెన్సీ ప్రాంతంలో మండలానికి రాష్ట్రంలోనే ఒక ప్రత్యేకత ఉన్నదని అన్నారు. గ్రామపంచాయతీ కాంటాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం రూ 15,000 కనీస వేతనం అమలు చేయాలని, నైపుణ్యతల కార్మికులకు పంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని అన్నారు. ప్రపంచాన్ని కుదిపివేసిన కరోనా సమయంలో సైతం తమ ప్రాణాన్ని లెక్కచేయకుండా విధులు నిర్వహించి ప్రధాన పాత్ర పోషించారని, వారి సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూల దృక్పథంతో స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మె విరమింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు సాధనపల్లి రవి, నాయకులు పెనుగొండ నాగార్జున, పంచాయతీ కార్మికులు గద్దల శివ, యడవల్లి శ్రీను, చామంతుల శ్రీను, చిలక రామచంద్రయ్య, నల్లగట్ల వెంకన్న, రాజు నాయక్, వెంకటేశ్వర్లు, ప్రశాంత్, ఇర్పా లక్ష్మి , తోట సరోజిని , రావులపల్లి రోహిణి తదితరులు పాల్గొన్నారు.

సైదాపూర్ లో విద్యాసంస్థల బంద్ విజయవంతం

సైదాపూర్ (వాయిస్ టుడే): రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ లో భాగంగా సైదాపూర్ మండల కేంద్రములోని సోమారం మోడల్ పాఠశాల ,ప్రైమరీ పాఠశాల సైదాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల,వెన్నంపల్లి సెకండరీ, ప్రైమరీ పాఠశాల,గొడిశాల పాఠశాల,వెంకెపల్లితో పలు పాఠశాలలలో బంద్ నిర్వహించారు ఈ సందర్భంగా AISB నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం లోని ప్రభుత్వ పాఠశాలలలో పెండింగ్ పాఠ్యపుస్తకాలు పుస్తకాలు అందించి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్ ఇవ్వాలి, ఖాళీగా ఉన్న ఉన్న ఉపాధ్యాయ,అధ్యాపక, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి, మన ఊరు, మన బడి, మన బస్తీ పథకాన్ని అన్ని పాఠశాలలకి వర్తింపజేసి నిధులు సక్రమంగా ఖర్చుచేయాలి, పాఠశాలలలో స్కావేంజర్ పోస్టులను భర్తీ చేసి మూత్రశాలలను మరుగు దొడ్లను నిర్మించాలి,కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలలో ఇష్టానుసారంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించి ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలనే డిమాండ్లతో నేటి బంద్ ని చేపట్టడం జరిగిందన్నారు

ఈ నెలాఖరులోగా పెండింగ్ పనులను పూర్తి చేస్తాం

-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, జులై 12 (వాయిస్ టుడే) బుధవారం జిల్లా కలెక్టర్ వీర్నపల్లి మండల కేంద్రంలో 1.6 కిలో మీటర్ల మేర ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనుల పురోగతి నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మోడల్ స్కూల్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ చాన్స్ పేరుతో ఇస్తున్న కంప్యూటర్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అంతకుముందు వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామం లోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.4 లక్షల 15 వేలతో, భావ్ సింగ్ తండా ప్రాథమిక పాఠశాలలో రూ.3 లక్షల 5 వేలతో చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టిన వాటర్ సంప్, త్రాగునీరు, ఎలక్ట్రిసిటీ, తదితర అభివృద్ధి పనులను పరిశీలించారు.వీర్నపల్లి మండల కేంద్రంలో 1.6 కిలో మీటర్ల మేర 12 మీటర్ల వెడల్పుతో ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో చేపట్టిన సిసి రోడ్డు ప్రాజెక్టు పై ఫోకస్ చేయాలని ఇంజనీర్ లను అదేశించారు. ఇప్పటికే క్లియర్ గా ఉన్న 1.2 కిలో మీటర్ల మేర రోడ్డుకు సంబంధించి వారం రోజుల్లోగా డిస్ మాంటిల్,ఇరువైపులా విద్యుత్ స్తంభాల షిఫ్టింగ్, వాటర్ వర్క్ లు సంబంధిత అధికారులు పూర్తి చేయాలన్నారు.ఆ వెంటనే ఆర్ అండ్ బి అధికారులు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయే పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని జిల్లా కలెక్టర్ ఆర్డీఓ టి శ్రీనివాసరావుకు సూచించారు.కంచర్ల గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టిన పనులు ఆశించిన వేగంగా జరగకపోవడం పై జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనులు వేగంగా జరిగేలా చూడాలని అన్నారు.

కంచర్ల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోనీ విద్యార్థులకు ఉద్దేశించిన టాయిలెట్ బ్లాక్ నిరుపయోగంగా ఉండడం, నరెగా కింద కొత్త టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి విద్యాశాఖ అధికారులు, ఎంపిడిఓ , ఉపాధి హామీ ఏపిఓ ప్రతిపాదనలు పంపక పోవడం పై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి ఆమోదం తీసుకొని వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులకు కలెక్టర్ హుకుం జారీ చేశారు.మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టిన పనులను పక్షం రోజుల్లోగా పూర్తి చేయడంతో పాటు పనులు పూర్తయిన వెంటనే నిర్దేశిత పెయింటింగ్ పనులను కూడా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు చివరగా మోడల్ స్కూల్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ చాన్స్ పేరుతో ఇస్తున్న కంప్యూటర్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంను జిల్లా కలెక్టర్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు.కంప్యూటర్ శిక్షణ ఎట్లా ఉంది? అని విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఏమవ్వాలి అనుకుంటున్నారు? అంటూ ప్రశ్నించారు.కంప్యూటర్ లేని ఉద్యోగం ఏదీ లేదని చెప్పిన జిల్లా కలెక్టర్ శిక్షణను సద్వినియోగం చేసుకుంటే అది విద్యార్థులకు భవిష్యత్తులో అన్ని విధాలుగా ఉపయోగపడుతుందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీర్నపల్లి మండలంలో రాష్ట్ర మంత్రి కే తారక రామారావు ప్రత్యేకత అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.అభివృద్ధి పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేసి ప్రజలకు, విద్యార్థులకు సదుపాయాలను అందుబాటులోకి తెస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఇంఛార్జి డీఆర్ఓ టి.శ్రీనివాస రావు, జెడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూలా, జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్, ఆర్%ఉ%బి ఈఈ శ్యామ్ సుందర్, తహశీల్దార్ తఫాజుల్ హుస్సేన్, ఎంపీడీఓ నరేష్, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ డీఈఈ సమ్మిరెడ్డి, ఏఈ నాగరాజు, తదితరులు ఉన్నారు.

అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి జిల్లా: జూలై 12 (వాయిస్ టుడే ప్రతినిధి) బుధవారం కలెక్టరేట్ లో 2వ ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం-2023, ఓటర్ జాబితా తయారీ, ఓటరు నమోదు పురోగతి, ఓటరు జాబితా సవరణ తదితరాలపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ చర్చించారు. 2023 అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారందిరినీ ఓటరుగా నమోదు చేసుకునేలా రాజకీయ పార్టీలు ప్రోత్సహించాలన్నారు. వివి ప్యాట్లతో ఓటు హక్కు ప్రాముఖ్యతపై గ్రామాల్లో అవగాహన కల్పిస్తామని తెలిపారు.

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆగస్ట్ 26,27 తేదీల్లో, సెప్టెంబర్ 3 వ తేదీన మొత్తం మూడు రోజులు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ 3 రోజులు అన్ని పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులు ఉదయం 10.00 గంటల నుంచి అందుబాటులో ఉండి కొత్త ఓటర్ల నమోదు పాటు, అభ్యంతరాలను కూడ స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలో సవరణలు, మొదలగు పనులు పూర్తి చేసి ఆగస్టు 21న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 4న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన నాణ్యత ఓటరు జాబితా తయారు చేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులకు సహకరించాలని కోరారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆగస్టు నెల 29,30 తేదీల్లో గ్రూప్ -2 పరీక్షలు

కామారెడ్డి జిల్లా:జులై 12(వాయిస్ టుడే ప్రతినిధి) గ్రూప్ -2 పరీక్ష ఆగస్టు 29, 30 వ తేదీల్లో జరుగుతోందని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. జూమ్ మీటింగ్ ద్వారా బుధవారం కామారెడ్డి కలెక్టర్ నుంచి టీఎస్పీఎస్ అధికారులతో మాట్లాడారు. జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 8,881 మంది అభ్యర్థులు పరీక్ష రాయడానికి ఏర్పాట్లు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కిష్టయ్య పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం

వేములవాడ, జులై 11 (వాయిస్ టుడే) ఈరోజు వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రూరల్ అధ్యక్షులు ఆధ్వర్యంలో తెలంగాణలో రైతులకు ఉచిత 24 గంటల కరెంటు వద్దు 3 గంటల ఉచిత కరెంటు చాలు అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వాక్యాలను ఖండిస్తూ నిరసన తెలియజేసి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ నాయకులు,కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు. మాట్లాడుతూ రైతునే రాజుగా చూడాలన్న ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్తు అందిస్తున్నారని రైతులకు 3 గంటల ఉచిత విద్యుత్ చాలు అని 24 గంటలు ఉచిత విద్యుత్ అవసరమా అన్న రేవంత్ రెడ్డి వాక్యాలు అహంకారానికి నిదర్శనమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ రైతాంగంలో అనేక మార్పులు, సంస్కరణలు చేశారని రైతులకు పెట్టుబడి సాయంగా రైతు బంధు పథకం ద్వారా పెట్టుబడి సహాయం అందిస్తున్నారని ఉచితంగా ఎరువులు పంపిణీ చేస్తున్నారని రైతు బీమా వంటి పథకాలు తీసుకవచ్చి దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వాలు చేయలేని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం కాలేశ్వరం ప్రాజెక్టు తీసుకవచ్చి బీడు భూములను సైతం సస్యశ్యామలం చేసిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని దేశానికె అన్నం పెట్టే రైతు రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రాన్ని చూసి జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు ఇలా వాక్యాలు చేస్తున్నారని గతంలో దేశంలో రాష్ట్రంలో పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం లో స్కాం లె తప్ప ఏ స్కీములు లేవని ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతాంగానికి బడుగు బలహీన వర్గాల కోసం మహిళల అభ్యున్నతి సంక్షేమం కోసం ఎన్నో పథకాలు తీసుకవచ్చిన ప్రభుత్వం మన రాష్ట్ర ప్రభుత్వమని వేములవాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రమేష్ బాబు కృషితో 55 వేల ఎకరాలకు సాగునీరు అందించి రైతులకు ఎక్కువగా పంటలు దిగుబడి వచ్చే విధంగా చేసుకోవడం జరిగిందని ఒక కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే మిగతా రాష్ట్రాలలో గెలుస్తామని అనుకోవడం కాంగ్రెస్ పార్టీ యొక్క అపోహ అని ఇలాంటి వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రైతాంగం తెలంగాణ ప్రజలు రానున్న రోజుల్లో సరైన బుద్ధి చెప్తారని వారన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, రూరల్ అధ్యక్షులు,రూరల్ సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హన్మండ్లు,గౌరవ కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,సినియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మిత్రుడి ఆరోగ్యం కోసం భారీ ఆర్థిక సహాయం చేసిన మిత్రులు

దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూలై 12, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రగోతంపల్లి గ్రామానికి చెందిన మిత్రుడు కాస్తి సురేష్ గత ఆరు నెలలుగా తన రెండు కిడ్నీలు ఫెయిల్ అయి అనారోగ్యంతో బాధపడుతున్న ప్రస్తుతం వాళ్ళ అమ్మ కిడ్నీ ఇస్తుంది. బుధవారం ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని పదవ తరగతి2007 , 2008, బ్యాచ్ వాళ్ళ దృష్టికి రావడంతో బాగాలేని మిత్రుడు కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కి కావలసిన డబ్బుల కోసం బాధపడుతున్న మిత్రుడి కోసం మిత్రులు అందరూ చేసిన చిన్న ప్రయత్నానికి స్పందించి తమకు తోచినంతలో సహకారం 30,000 రూపాయలు సమీకరించి ఆపరేషన్ నిమిత్తం వాళ్ల సోదరుడికి హైదరాబాదులో ఇవ్వడం జరిగింది, ఇది ఎంతో గర్వించదగ్గ విషయం అని తెలిపారు సహాయం అందించిన మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు మీరు మానవత్వంతో అందించిన మిత్రులకు తన సోదరుడు కృతజ్ఞతలు తెలిపారు ఇందులో 2007,2008 పదవ తరగతి బ్యాచ్ వాళ్లు వారికి తోచిన సహాయం అందజేశారు.

వ్యవసాయం దండగ కాదు ఒక పండుగ!

కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలను ఎండగడతాం!

తెలంగాణాలో వ్యవసాయానికి 24 గం.ల కరెంట్ సాధించుకున్న హక్కు!

వేములవాడ, జులై 12 (వాయిస్ టుడే) రైతులకు 24 గంటలు ఇచ్చే ఉచిత విద్యుత్ పై తెలంగాణా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన విరుద్ధ ప్రకటనలకు నిరసనగా బీ.ఆర్.ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు వేములవాడ నియోజకవర్గ స్థాయి ధర్నా కార్యక్రమం రేపు ఉదయం 11.00 గం.లకు తిప్పాపూర్ బ్రిడ్జి వద్ద శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరుగును. ఇట్టి ధర్నా కార్యక్రమానికి మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, పార్టీ గ్రామ శాఖా అధ్యక్షులు, సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, ఎం.పీ.పీ లు, జెడ్.పీ.టీ.సీ. లు, కౌన్సిలర్స్, సర్పంచులు, ఉప సర్పంచులు, ఎం.పీ.టీ.సీ లు, పాక్స్ చైర్మన్లు, డైరక్టర్లు, మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, డైరక్టర్లు, సెస్ డైరక్టర్లు, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు, మెంబర్లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయగలరని కోరుచున్నాము.

పల్లె పల్లెకు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన పట్నం అవినాష్ రెడ్డి

చేవెళ్ల..జూలై 12(వాయిస్ టుడే) టిపిసిసి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చే కరెంటుపై చేసిన మాటలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులలో దుమారం సృష్టించింది. బిఆర్ఎస్ పార్టీకి మరియు కాంగ్రెస్ పార్టీకి ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతుందని చెప్పాలి. రేవంత్ రెడ్డి చెప్పిన మాటల విషయంలో తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు పిలుపుమేరకు.షాబాద్ మండలంలోని జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి పల్లె పల్లెకు పట్నం అవినాష్ రెడ్డి కార్యక్రమంలో భాగంగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దాహణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తాళ్లపల్లి, లక్ష్మారావు గూడ మరియు ఎర్రవల్లి గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని ఆ యొక్క సమస్యల పరష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.